జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

నిజామాబాద్

శుక్రవారం 17 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04


## నేడు రెంజల్ మండలానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రాక



**రెంజల్, జనవరి 16(ప్రజాజ్యోతి ):** నేడు రేంజల్ మండలనికి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రెంజల్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలోని అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొంటారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# క్షేత్రస్థాయి పరిశీలనలో.. సమగ్ర వివరాలను సేకరించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమమంతు
### సిరికొండ, ధర్పల్లి మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో** నిజామాబాద్, జనవరి 16: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయం లో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని ఆయా గ్రామాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటిస్తూ, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును తనిఖీ చేశారు. పెద్దవాల్గోట్, సిరికొండ, మైలారం, దుబ్బాక, ధనంబండతండా తదితర గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన

### రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడికి తలొగ్గి..
# పసుపు బోర్డు ఏర్పాటు

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఓత్తిడికి తలొగ్గి కేంద్రం నిజామాబాద్ లో ఎర్పాటు చేశారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల పై ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు తక్షణం వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. పసుపు రైతుల కృషివల్లే పసుపు బోర్డు ఎర్పాటు జరిగితే పసుపు రైతులు లేకుండా

## కుల మతాలకు అతీతంగా ముగ్గుల పోటీలు





**భీమ్ గల్ జనవరి 16 ప్రజాజ్యోతి** కుల మతాలకు అతీతంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని యోగ గురూజీ పర్శ అనంత్ రావు అన్నారు. గురువారం భీమ్ గల్ పట్టణం లోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఆవరణలో యోగ టీం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో మైనారిటీ యువతులు పాల్గొనడం ఆనందం ఇచ్చిందన్నారు. ముగ్గుల పోటీల్లో కుల మతాలకు అతీతంగా యువతులు ఉత్సహంగా పాల్గొనడం అభినందనీయం అన్నారు. యోగ టీం ఆధ్వర్యంలో భవిష్యత్తు లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నేటి యువత కు సంస్కృతి, సంప్రదాయాలు తెలియ చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు యోగ టీం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన లాస్య, తోపారం సంతోషిని, పిల్లోళ్ల రవళి, చిన్న పిల్లల్లో నుండి మంచిర్యాల వసంత, మంతెన హర్షిని, రింశా ( మైనారిటీ ) లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో బద్రి జలజ, నర్సయ్య, జావ్వాజీ భూమయ్య, శివ కుమార్, జేజే నర్సయ్య, రమేష్, శ్రీధర్, గణేష్, పురస్తు లింబాద్రి, ఎస్పీ ప్రవీణ్, బాపూరావు, నవీన్, సురేందర్, చారి, శ్రీనివాస్, భూపాల్, గోవర్ధన్, శ్యామ్, సర్వ సమాజ్ అధ్యక్షులు శెవ్వ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పరిశీలనలో.. సమగ్ర వివరాలను సేకరించాలి




వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నా రు, సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధ తిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేంగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యం గా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంట లు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాల న్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివంాలను నమోదు చేసుకోవా లని, వాటిని సంబం ధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తి ంచిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యు ల పేర్లు లేకుండా క్షుణ్ణం గా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డుల లో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చ డం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాల ను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం,




తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముంద స్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహి స్తున్న బృందాలకు సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయి లో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించా రు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సిరికొండ మండల స్పెషల్ ఆఫీసర్ నాగూరావు, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసీ ల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కేశవ ప్రసాద్ తెలిపారు. కళాశాలలో 8 ప్రొఫెసర్, 2 అసోసియేట్ ప్రొఫెసర్, 28 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 18 మంది జూనియర్ రెసిడెంట్, 7 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రతిపాదికన భర్తీ చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్ సైట్ లో చూడాలని కోరారు. ఈ నెల 17 నుంచి 20 వరకు సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఈ నెల 21న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# గౌతం నగర్ లో గోలుసు దొంగతనం చేసిన ఇద్దరి అరెస్టు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** మహిళ మెడలోనుంచి గొలుసు దొంగతనం చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు మూడవ టౌన్ ఎస్ఐ తెలిపారు. స్థానికంగా గౌతం నగర్ కు చెందిన సాయి, కిర్తిరాజ్ లపై పాత కేసులు ఉన్నాయి. గతంలో చోరిలు చేసిన అనుభవంతో మహిళ మెడలోనుంచి సాయి గోలుసు దోంగతనం చేశాడని, అతడికి కిర్తిరాజ్ సహకరించడని ఎస్ఐ తెలిపారు. ఇద్దరిని సాంకేతిక సహాయంతో పట్టుకుని అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ పెర్కోన్నారు.

# రాష్ట్రప్రభుత్వం ఓత్తిడికి తలోగ్గి పసుపు బోర్డు ఏర్పాటు

**- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం ఓత్తిడికి తలోగ్గి కేంద్రం నిజామాబాద్ లో ఎర్పాటు చేశారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల పై ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు తక్షణం వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. పసుపు రైతుల కృషి వల్లే పసుపు బోర్డు ఎర్పాటు జరిగితే పసుపు రైతులు లేకుండా బోర్డు ప్రారంభించడం మూర?త్వం అన్నారు. ఎలాంటి విది విధానాలు లేకుండా, ఓ హెూటల్ లో పసుపు బోర్డు ప్రారంభం ఎంటి అని ప్రశ్నించారు. పసుపు బోర్డు అంబాసిడర్ కారు తో పోల్చిన ఎంపీ ప్రస్తుతం ఎర్పాటు చేసిన బోర్డు పై ఇప్పుడు ఏం చెబుతారు అని అన్నారు. స్పైసెస్ బోర్డు పక్కనే.. పసుపు బోర్డు ఏర్పాటు చేసి ప్రకటనలకు పరిమితం చేయవద్దు అని ఎమ్మెల్యే కోరారు. త్వరలో బి. ఆర్.ఎస్. మూత పడటం ఖాయం అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో నిజామాబాద్ మార్కేట్ కమిటి చైర్మెన్ ముప్పా గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్పోరేషన్ ఎదుట అర్పీల ధర్నా

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** సమగ్ర కుటుంబ కుల గణన సర్వే చేయలేదనే సాకుతో నవంబర్ నెల వేతనం ఇవ్వకపోవడాన్ని నిరసిస్తు రిసోర్స్ పర్సన్ లు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా) లో రిసోర్స్ పర్సన్ లుగా పనిచేస్తున్న తమకు ఆరోగ్య ఇతర సమస్యల కారణంగా సర్వే చేయలేదని వేతనం ఇవ్వకపోవడం పై గురువారం ఉదయం ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ప్రతినిధులు స్వర్ణలత మాట్లాడుతు... సర్వే చేయని కారణాలను ఉన్నతాధికారులకు నివేధించిన టూర్ డైరీలను సబ్ మీట్ చేయలేదని వేతనం నిలుపుధల అన్యాయం అన్నారు. ఆర్ పిలకు వచ్చే నెల వేతనం నిలుపుధల చేయడం వలన అర్ధిక ఇబ్బందులు వస్తాయని వేంటనే జీతాలును విడుధల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బల్దియా అధికారులకు వినతి పత్రం సమర్పించారు.

